క్లుప్తంగా

ఏరియా స్థాయి వార్షిక క్రీడలు ప్రారంభం



వెయిట్ లిఫ్టింగ్ క్రీడలు ప్రారంభిస్తున్న జీఎం

మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలో డబ్ల్యూపీఎస్అండ్‌జీఏ ఆధ్వర్యంలో 60వ వార్షిక ఇండోర్ క్రీడలను ఏరియా జీఎం దేవేందర్ ఆదివారం ప్రారంభించారు. ఏరియాలోని సీఈఆర్, సింగరేణి హైస్కూల్ ఆవరణలోని జిమ్ సెంటర్‌లో క్రీడలు నిర్వహించారు. క్రీడాకారులు బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్, షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ క్రీడలలో పాల్గొన్నారు. ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, డీవైపీఎం మైత్రేయ బంధు, క్రీడల విభాగం గౌరవ కార్యదర్శి కార్తీక్, రీజియన్ స్పోర్ట్స్ సూపర్‌వైజర్ అశోక్, కోఆర్డినేటర్ శివ కృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

12న బీసీ కులాల ఐక్యవేదిక వార్షికోత్సవ మహాసభ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

పాతమంచిర్యాల: ఈనెల 12న గురువారం హైదరాబాద్‌లోని మల్కాజ్‌గిరి వినాయక్‌నగర్ జీఎస్సార్ గార్డెన్‌లో నిర్వహించే తెలంగాణ బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రథమ వార్షికోత్సవ మహాసభను విజయవంతం చేయాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో వార్షికోత్సవ మహాసభ పోస్టర్ ఆవిష్కరించారు. బీసీ కులాల ఐక్యవేదిక నాయకులు రామన్న, సూరన్న, మల్లేశ్, సదానందం, ఎస్కే ఘణి, కోటన్న, రాజేందర్‌చారి, రవి, నర్సింహచారి, రాజ్‌కుమార్, నరేందర్, అనిల్, సతీశ్, నగేశ్ తదితరులు పాల్గొన్నారు.

‘ఫోర్జరీ సంతకాలతో సంబంధం లేదు’

దండేపల్లి: విరాసత్‌కు సంబంధించి ఫోర్జరీ సంతకాలతో తనకు సంబంధం లేదని దండేపల్లికి చెందిన గొర్రెస్వామి పేర్కొన్నాడు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ తన తండ్రి నుంచి వారసత్వంగా రావాల్సిన ఎకరం 18 గుంటల భూమికి సంబంధించి విరాసత్ కోసం 28 ఏప్రిల్ 2023లో దరఖాస్తు చేసుకున్నానన్నారు. అందులో అన్నయ్య పోల్, తల్లి మరియ సంతకాలు చేశారని తెలిపారు. కాగా కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యంతో ఫైల్ మిస్సవగా ఆర్‌ఐ సూచన మేరకు మరో డాక్యుమెంట్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తనకు వారసత్వంగా చెందాల్సిన భూమికి సంబంధించి పెద్దల సమక్షంలో రాయించుకున్న, ఒప్పంద పత్రాలు కూడా ఉన్నాయని వెల్లడించారు. సంబంధిత భూమిని చట్టపరంగా విరాసత్ చేయాలని కోరారు. ఈవిషయమై తహసీల్దార్ సంధ్యారాణి స్పందిస్తు స్టేట్‌మెంట్ రికార్డు అనేది, ఆర్‌ఐ పరిధిలోకి వస్తుందని, ఫైల్ మిస్సింగ్‌పై విచారణ చేపడుతామని తెలిపారు.


నేటి నుంచి బీజేపీ సభ్యత్వ నమోదు

మంచిర్యాలటౌన్: జిల్లా బీజేపీ కార్యాలయంలో ఈ నెల 9వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు జిల్లాస్థాయి బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు పార్టీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా ప్రభారీలు గంగారెడ్డి, ఆకుల విజయలు హాజరవుతారని, జిల్లాకు చెందిన నాయకులు, మండల అధ్యక్షులు, ఇన్‌చార్జీలు, జిల్లా కన్వీనర్, కోకన్వీనర్లు, శక్తి కేంద్రం కన్వీనర్‌లు, కోకన్వీనర్‌లు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

రోడ్డు మరమ్మతులు

కాసిపేట: మండలంలోని దేవాపూర్ –సోమగూడం ప్రధాన రోడ్డుపై భారీగా గుంతలు ఏర్పడగా మరమ్మతులు చేపట్టాలని స్థానికులు పలుమార్లు ఆందోళనలు చేపట్టారు. కాగా యాజమాన్యం స్పందించి ఆదివారం ప్లేయాష్, చిప్స్(మొరం) తెప్పించి జేసీబీతో గుంతలు పూడ్చి రోడ్డు లెవల్ చేయించారు. దీంతో తాత్కాలికంగా వాహనాల రాకపోకలకు మార్గం సుగమమైంది.

నడిచే ‘స్పీడ్ బ్రేకర్’లు



బెల్లంపల్లిరూరల్(తాండూర్): తాండూర్ మండలంలోని రోడ్లపై మూగజీవాలు సంచరిస్తూ వాహనదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. పశువుల యజమానులు వీటిని పట్టించుకోకుండా రోడ్లపై వదిలేస్తుండడంతో రోడ్లపై గుంపులుగా సంచరిస్తున్నాయి. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.



జైపూర్: ఆలయంలో పూజలు చేస్తున్న దంపతులు



బెల్లంపల్లి: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వినోద్, భక్తులు



మంచిర్యాలటౌన్: విశ్వనాథ ఆలయంలో..



దండేపల్లిలో పూజలందుకుంటున్న గణనాథుడు

జై బోలో గణేశా!



మంచిర్యాలటౌన్: హైటెక్‌సిటీ కాలనీలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడు

విఘ్నాలు తొలగించి శుభాలు కలిగించే వినాయకుడి నవరాత్రులు శనివారం అంగరంగ వైభవంగా ఆరంభమయ్యాయి. అత్యంత భక్తిశ్రద్ధలతో గణనాథుడి ప్రతిమలను భక్తులు ఊరు, వాడ, పల్లె, పట్టణాల్లో భాజా భజంత్రీలు, డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రతిష్ఠించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, మహిళల ప్రత్యేక పూజలతో వినాయకుడి మండపాలు ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నాయి. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు పలు మండపాల్లో వినాయకుడిని దర్శించుకున్నారు. మంచిర్యాల పట్టణంలోని హైటెక్‌సిటీ కాలనీవాసులు ఏడేళ్లుగా పర్యావరణహిత మట్టి వినాయకులను ప్రతిష్ఠిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

–సాక్షి నెట్‌వర్క్



నస్పూర్: ఊరేగింపుగా తీసుకొస్తున్న భక్తులు



చెన్నూర్‌రూరల్: ఆస్నాదలో..



భీమారం: సాయిరాంయూత్ గణేశ్‌మండలి ఆధ్వర్యంలో..



చెన్నూర్: క్యాంప్ కార్యాలయంలో..



లక్సెట్టిపేట: ఆంధ్రాకాలనీలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



జన్నారంలో పూజలు..



బెల్లంపల్లిరూరల్: పూజలు అందుకుంటున్న వినాయకుడు



కాసిపేట: సోమగూడంలో..



భీమిని: జన్కాపూర్‌లో పూజలు చేస్తున్న చిన్నారులు



బెల్లంపల్లిరూరల్: చంద్రవెల్లిలో..



హాజీపూర్ మండలం గుడిపేటలో..



మంచిర్యాలటౌన్: అన్నదానం చేస్తున్న కౌన్సిలర్

‘ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఇన్సూరెన్స్’



సన్మానిస్తున్న ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు

మంచిర్యాలటౌన్: ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు జీవిత బీమా చేసేందుకు కృషి చేస్తానని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు, ప్రభుత్వం సంయుక్తంగా ఇన్సూరెన్సు డబ్బులను చెల్లించే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ట్రస్మా మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా న్యాయమూర్తి ప్రీతి, ఎమ్మెల్యేలు హాజరై మాట్లాడారు. జిల్లాలోని అన్ని బడ్జెట్ ప్రైవేటు పాఠశాలలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను ఎమ్మెల్యే సన్మానించి మాట్లాడారు. ట్రస్మా రాష్ట్ర ముఖ్య సలహాదారులు యాదగిరి శేఖర్‌రావు, జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్ధయ్య, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి చంద్రమోహన్ గౌడ్, మాజీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రావు, టౌన్ ప్రెసిడెంట్ దుర్గా ప్రసాద్, పద్మచరణ్, బాలాజి, విక్రమ్‌రావు, భాగ్యలక్ష్మి, మధుసూదన్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

‘భూమి కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి’

బెల్లంపల్లి: బెల్లంపల్లి కన్నాల బస్తీ శివారు ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం భవన నిర్మాణం కోసం కేటాయించిన భూమిని కబ్జా చేసిన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడుకొండలు డిమాండ్ చేశారు. ఆదివారం బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1994లో అప్పటి ప్రభుత్వం టీడీపీ కార్యాలయం భవన నిర్మాణం కోసం 4 గుంటల భూమిని కేటాయించగా, స్థలాన్ని మహేశ్ అనే వ్యక్తి కబ్జా చేసి షెడ్‌నిర్మాణం చేసినట్లు ఆరోపించారు. కబ్జాపై ప్రశ్నిస్తే చంపేస్తానని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పేర్కొన్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేదని విమర్శించారు. కబ్జాదారుడిపై తగిన చర్యలు తీసుకోవాలని లేకపోతే ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు టి.మణిరాంసింగ్, టీడీపీ పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు ఎం.దామోదర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి గద్దల నారాయణ, నాయకులు రాజనర్సు, చింతల రమేశ్, ,గంగాధర్ గౌడ్, చిటికెల రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

- డీసీపీ భాస్కర్



డీసీపీ ఎగ్గడి భాస్కర్

మంచిర్యాలక్రైం: వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని డీసీపీ భాస్కర్ సూచించారు. జిల్లా కేంద్రంలో వినయాక మండపాలను శనివారం రాత్రి పరిశీలించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఏర్పాటు చేసిన హరిహోం గణేశ్ మండలి మండపంతోపాటు ప్రధాన గణేశ్ మండపాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. నిర్వహకులకు పలు సూచనలు చేశారు. అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సీసీసీ కెమెరాల ఏర్పాట్లును పరిశీలించారు. సమస్యలు ఉంటే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు, ఆంక్షలు పాటించాలని తెలిపారు. గణేశ్ విగ్రహాల నిమజ్జనం రూట్‌ను పరిశీలించారు. శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. డీసీపీ వెంట ఏసీపీ ప్రకాశ్, సీఐ బన్సీలాల్ ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

జన్నారం: మండలంలోని కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నూతనంగా అడ్మిషన్ పొందిన విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కోసం 85 మంది విద్యార్థులకు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు నరహరి శర్మ స్టీల్ ప్లేట్లు అందజేశారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

దండేపల్లి: మండలంలోని ద్వారక గ్రామానికి చెందిన చోటేమియా అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు రూ.5వేల ఆర్థిక సాయం పంపించగా, మాజీ ఎంపీటీసీ ఇప్ప సురేందర్ ఆదివారం బాధిత కుటుంబ సభ్యులు అందజేశారు.

గౌడ సంఘం నాయకుల సంబరాలు

జన్నారం: పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ నియామకంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కవ్వాల్‌లో సర్వాయి పాపన్న విగ్రహం వద్ద గీత కార్మికులు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. మండల అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, కూశ గౌడ్, తిరుపతి గౌడ్, బాల గౌడ్, మల్లేశ్ గౌడ్, లింగన్నగౌడ్ పాల్గొన్నారు.

భీమారం మండల సేవాలాల్ సేన అధ్యక్షుడిగా మోతీలాల్

భీమారం: సేవాలాల్ సేన మండల అధ్యక్షుడిగా బుక్యా మోతీలాల్‌ను ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుగ్లోత్ మల్లేశ్ నాయక్ ప్రకటించారు. ఈమేరకు మల్లేశ్ నాయక్ మాట్లాడుతూ లంబాడా హక్కులతో పాటు జాతి గౌరవాన్ని కాపాడేందుకు సేవాలాల్ సేన కృషి చేస్తుందన్నారు.

మట్టి వినాయకుల పంపిణీ



పాతమంచిర్యాల: మట్టి గణపతులు పంపిణీ చేస్తున్న వాసవిక్లబ్ సభ్యులు

పాతమంచిర్యాల/మందమర్రిరూరల్/భీమిని/ వేమనపల్లి: వినాయకచవితి పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలో తెలంగాణ కుమ్మర సంఘం, వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు, అయ్యప్ప ధర్మప్రచార సభ ఆధ్వర్యంలో భక్తులకు మట్టి వినా యకుల విగ్రహాలు పంపిణీ చేశారు. మందమర్రి పట్టణంలో పలు స్వచ్ఛంద సంస్థలు, కుల సంఘా ల సభ్యులు ఉచిత మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేశారు. భీమిని మండల కేంద్రంలో శ్రీరా మ సేవ సమితి ఆధ్వర్యంలో పంపిణీ చేయగా, వేమనపల్లి మండలం కల్మలపేటకు చెందిన మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు కోడూరి దుర్గయ్య దంపతులు భక్తులకు 38 మట్టి విగ్రహాలను ఉచితంగా అందజేశారు.


మండల అధ్యక్షుడి ఇల్లు ముట్టడి

కాసిపేట: మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఇంటిని కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం ముట్టడించాయి. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులను పార్టీలోకి తీసుకోవడం ఏంటని ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనగా మండల పార్టీ అధ్యక్షుడి ఇంటిని ముట్టడించారు. రత్నం ప్రదీప్ మాట్లాడుతూ ఎమ్మెల్యేతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకుందామని శ్రేణులకు నచ్చజెప్పారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

దండేపల్లి: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని దండేపల్లి ఎస్సై ఉదయ్‌కిరణ్ తెలిపారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం మండలంలోని గణేశ్ మండలిల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. నిర్వాహకులు నిబంధనలు తప్పక పాటించాలని పేర్కొన్నారు.

వివాదాస్పదంగా మార్కెట్ స్థలం



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

మందమర్రిరూరల్: మందమర్రి మార్కెట్‌కు సంబంధించిన ఎస్‌బీఐ పక్కన గల ఖాళీ స్థలం వివాదంలో చిక్కుకుంది. సుమారు నాలుగు గుంటల ఖాళీ స్థలం తమదేనంటూ పలువురు నిర్మాణాలు చేపట్టేందుకు యత్నించగా రాజకీయ పార్టీల నాయకులు జోక్యం చేసుకున్నారు. సదరు స్థలంలో గతంలో వివాదాస్పద కట్టడం ప్రారంభించడంతో మున్సిపాలిటీ ప్రభుత్వ భూమి అని సూచిక బోర్డు ఏర్పాటు చేసింది. కాగా ఆదివారం మార్కెట్‌కు చెందిన ఒక వ్యక్తి తనకు కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, నిర్మాణ పనులు ప్రారంభించగా, మరో వ్యక్తి తనకు చెందిన స్థలమని పేర్కొనడంతో వివాదం మొదలైంది. విషయం తెలుసుకున్న మున్సిపాలిటీ అధికారులు నిర్మాణాలకు అనుమతులు లేవని స్పష్టం చేశారు.

‘పంట నష్టపరిహారం అందేలా చూస్తాం’



వేమనపల్లి: సుంపుటంలో ప్రాణహిత ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న వినోద్

వేమనపల్లి: సీఎంతో మాట్లాడి ప్రాణహిత నది ముంపు వరదతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం, రైతులకు పూర్తిగా రుణమాఫీ అందేలా చూస్తానని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. ఆదివారం మాజీ జెడ్పీటీసీ సంతోష్‌కుమార్‌తో కలిసి సుంపుటం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ కుబిడె కిష్టయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. సుంపుటం, వేమనపల్లి, రాచర్ల, ముల్కలపేట గ్రామాల మధ్య ప్రాణహిత వరదతో పంట నష్టపోయిన ప్రాంతాలను, మామడలోని తాత్కాలిక రోడ్డు వంతెనను పరిశీలించారు. అనంతరం పీహెచ్‌సీలో ఓపీ వార్డు, ఆస్పత్రి గదులను పరిశీలించారు. నీల్వాయిలో 18 మహిళలకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు.

వినతుల వెల్లువ

మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు గ్రామాల్లోని ప్రజలు పలు సమస్యలు విన్నవించారు. సుంపుటంలో భూ సమస్య పరిష్కరించాలని కోరారు. పీహెచ్‌సీలో అదనపు వైద్యుడు, స్టాఫ్ నర్సులను భర్తీ చేయాలని వైద్యుడు రాజేశ్ కోరారు. పెండింగ్‌లో ఉన్న జీతాలను ఇప్పించాలని అటవీ బేస్ క్యాంపు సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది ఎమ్మెల్యేకు విన్నవించారు. గొర్లపల్లి గ్రామంలో పంట పొలాల నుంచి రోడ్డు నిర్మించాలని, 336 భూ సమస్యలను పరిష్కరించాలని మాజీ సర్పంచ్ రమేశ్ కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాబీర్‌అలీ, మాజీ సర్పంచ్‌లు తోకల రాంచందర్, గాలి మధు, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘చక్రపాణి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు’



శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఎమ్మెల్యే వినోద్

బెల్లంపల్లి: బెల్లంపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నల్ల చక్రపాణి అకాల మృతి కాంగ్రెస్‌పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. ఆదివారం చక్రపాణి తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందగా ఎమ్మెల్యే వినోద్ బెల్లంపల్లిలోని చక్రపాణి నివాసానికి వెళ్లి భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ మత్తమారి సూరిబాబు, నాయకులు ఉన్నారు.

ఊర చెరువుకు మరమ్మతులు

రామకృష్ణాపూర్: మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామంలో గల ఊరచెరువు మత్తడి వద్ద చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం పొంచి ఉండటంతో ఆదివారం గ్రామస్తులు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. కట్ట తెగిపోయే ప్రమాదాన్ని గుర్తించిన గ్రామస్తులు జిల్లా అధికారులకు, ఎమ్మెల్యేకు సమాచారం ఇచ్చారు. దీంతో పంచాయతీ కార్యదర్శి విద్యాలత, ఈజీఎస్ సిబ్బంది ఆయకట్ట రైతులు వెంటనే వచ్చి మట్టి బస్తాల ద్వారా బుంగ పూడ్చివేశారు. ఎన్నో ఏళ్ల క్రితం నిర్మించిన చెరువు తూముల దగ్గర కొత్త కట్టను నిర్మించి ఊర చెరువును సంరక్షించాలని గ్రామస్తులు కోరారు.

రోడ్డుపై ప్రమాదకరంగా గుంతలు



రెండో జోన్‌లో కల్వర్టుపై ఏర్పడిన గుంత

మందమర్రిరూరల్: మందమర్రి పట్టణంలోని పలు ఏరియాల్లో గల రహదారులపై ప్రమాదకరంగా గుంతలు ఏర్పాడ్డాయి. స్థానిక రెండవ జోన్ రైల్వే స్టేన్ రోడ్డు ప్రభుత్వ పాఠశాల ఎదురు లైన్‌లో, రెండవ జోన్‌లోని భగత్‌సింగ్ ఆఫీస్‌లైన్‌లోని కల్వర్టులపై వద్ద ఏర్పడిన గంతలు ప్రమాదకరంగా మారాయి. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
మంచిర్యాల: ✆ 9010299065, 9951602823
Office mail : knrjagati@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
తిరుపతి, ACO - 7997958206
మంచిర్యాల: సల్మాన్‌ఖాన్ - 7995855506
బెల్లంపల్లి: సంపత్ - 7036227114
చెన్నూర్: సంపత్‌కుమార్ - 9949708989
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899